ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శుక్రవారం | 31 అక్టోబర్ 2025 | ■ 12 పేజీలు



12

## పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి



8లో

# కష్టం కన్నీరై.. గుండె చెరువై

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై మొంథా పంజా



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- ధాన్యాన్ని తడిపేసింది.. లాభాలను తుడిచేసింది
- చింత మిగిల్చిన మొంథా..
- కన్నీరుమున్నీరవుతున్న అన్నదాతలు
- వర్షం తెరిపిచ్చినా కవర్షకులకు తప్పని తిప్పలు
- భారీ వర్షాలకు నేలకొరిగిన వరి
- తడిసిన పత్తి, సోయా, మక్క
- వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం
- ప్రాజెక్టులు నిండడంతో గేట్ల ఎత్తివేత
- ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై మొంథా తుపాన్ పంజా విసిరింది. అన్నదాతలకు తీరని దు:ఖాన్ని మిగిల్చింది. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకూ ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులతో భారీ వర్షం పడగా, వేలాది ఎకరాల్లో వరి, పత్తి, సోయా పంట దెబ్బతిన్నది. మరికొన్ని రోజుల్లో ఇంటికి వస్తుందనుకున్న ధాన్యం పూర్తిగా నేలరాలిపోగా, ఇక చేలల్లోని దూది తడిసి ముద్దయ్యింది. కోటి ఆశలతో సాగు చేసిన పంటలు కళ్లముందే చేతికందకుండా పోగా, రైతాంగం కన్నీరుమున్నీరవుతున్నది. అప్పులు తీర్చే మార్గం లేక గుండెలు బాధకుంటున్నది. ఖరీఫ్‌లో వరి పంటను నాటడంతో సమృద్ధిగా కురిసిన వర్షాలకు మంచి పంట వస్తుందనుకున్న రైతన్నలకు అనుకోకుండా వచ్చిన మొంథా తుఫాన్ రైతులను నిండా మంచిదంటున్నారు. తుపాను కారణంగా నోటికాడికొచ్చిన వరి, సోయా, మొక్క జొన్న పంటలు నేలవాలి చేతికందని పరిస్థితి ఉండటంతో ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పోయిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు.



11

### ఆరంభంలోనే

## ఆశలు ఆవిరి

- నాల్గవ రోజూ మార్కెట్ యార్డులోనే నిరీక్షిస్తున్న రైతులు
- వర్షం కారణంగా పత్తిని ఆరబెడుతూ అక్కడే బస
- అమ్ముకోవడానికి అరిగోస పడుతున్న అన్నదాతలు
- తేమ ఎక్కువ ఉందని కొనుగోళ్లు నిరాకరిస్తున్న సీసీఐ

ఆరంభంలోనే... ధరలు సరిగ్గా లేక.. అన్నదాతలు.. దిగాలు చెందుతున్నారు. అసలే భారీ వర్షాలతో.. పంట దెబ్బతినగా.. పండించిన దానికీ సరైన ధర రాక... కర్షకులు ఆందోళన పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రైతులు పత్తిని అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారు. మద్దతు ధరతో సీసీఐ కొనుగోలు చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మార్కెట్ యార్డులో మద్దతు ధర క్వింటాలుకు రూ.8110 చొప్పున కొనుగోలు చేయడానికి సీసీఐ ఏ, బీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకొని వాహనాల్లో పత్తిని నింపుకొని తీసుకొచ్చారు. మద్దతు ధరతో పత్తిని అమ్ముకోవాలంటే 8 నుంచి 12 వరకు తేమ శాతం ఉండాలనే నిబంధన ఉండడంతో కొద్ది మందికే మద్దతు ధర లభించింది. నాలుగు రోజులుగా నిరీక్షిస్తుండడం, తేమ శాతం కారణంగా సీసీఐకి విక్రయించుకొనే అవకాశం లేకపోవడం, ప్రైవేటు వ్యాపారులు క్వింటాలు పత్తికి రూ.1200 తక్కువతో కొనుగోలు చేస్తుండడంతో పత్తిని ఇంటికి తీసుకెళ్లలేక మార్కెట్ యార్డులోనే ఆరబెడుతున్నారు.



12

### సోనాల మండలంలో

## పెద్దపులి కలకలం

- భీంపూర్‌లో పత్తి చేనులో పులి
- పులిని చూసి భయంతో చెట్టు పైకెక్కిన వ్యవసాయ కూలీలు
- పశువులపై దాడితో ఆందోళన
- మూడు రోజులుగా సంచారం
- పులి అడుగులను ధ్రువీకరించిన అటవీశాఖ అధికారులు
- సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
- కదలికలపై ట్రాకర్లతో నిఘా

ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని చింతలబోరీ ప్రాజెక్ట్ సమీపంలో గురువారం పెద్దపులిని చూసినట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు గురువారం అక్కడికి వెళ్లి పెద్ద పులి సంచరిస్తున్నదని నిర్ధారించారు. ఎఫ్ఆర్ఓ ప్రణయ్ మాట్లాడుతూ బోథ్ అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచరిస్తున్నదని మారుమూల గ్రామాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచరిస్తుంది కావున పశువుల కాపరులు, ఇతరులు ఎవరు కూడా అటవీ ప్రాంతాలకు వెళ్ళవద్దన్నారు.

### నాణ్యమైన విద్యతో పాటు

7లో

## మౌలిక సదుపాయాలు

- నేడు నేషనల్ యూనిటీ డేను నిర్వహించాలి
- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



12

### ఇందిరమ్మ ఇండ్ల

## గుత్తేదారులపై కఠిన చర్యలు

సోనాల మండలం కోటా (కే) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడిపై దాష్టీకం చేసిన గుత్తే దారు విషయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ ఘటనపై బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగా పరిగణించి, అతడినిఇందిరమ్మ హౌసింగ్ పనుల నుండి తొలగించి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు వెల్లడించారు.


### నాణ్యమైన పత్తికి

## మద్దతు ధర

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభివన్, ఎమ్మెల్యే ఏలేటి
- పత్తి కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి
- పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే 1ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి, పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

వివరాలు 5లో



# 4న టోంకినికి మహా పాదయాత్ర




- ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు
- కార్తీకమాసంలో ఏటా ఘనంగా నిర్వహణ

**సిర్పూర్ (టి), అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణం నుంచి సిర్పూర్(టి) మండలం టోంకిని సిద్ధిహనుమాన్ ఆలయం వరకు భక్తులు నవంబరు 4న 24వ మహాపాదయాత్రకు చేపట్టను న్నారు. కార్తీక మాసంలో ఆలయంలో ఏటా జాతరతో పాటు కాగజ్‌నగర్ పట్టణం నుంచి మహాపాదయాత్ర నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. ఇందుకు గానూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ అర్చకుడు, కమిటీ సభ్యుడు మారుతి తెలిపారు. మండలంలోని టోంకిని గ్రామంలోని శ్రీ సిద్ధి హను మాన్ ఆలయంలోని స్వామి వారికి దర్శించుకుని ముడుపులు కడితే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. దీంతో భక్తులు ఏటా ఆలయానికి పాదయాత్రగా వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు కోరుకున్న మొక్కులు తీరుతాయనే విశ్వా సంతో పాదయాత్రగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారు.

**మహారాష్ట్రలోని పలు గ్రామాల నుంచి..**
సిర్పూర్(టి), కాగజ్‌నగర్, కౌటాల, బెజ్జూరు, దహెగాం, రెబ్బెన, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ మండలాలతో పాటు మహారాష్ట్రలోని పోడ్సా, అన్నూర్, అంతర్‌గాం, గోండ్ పిప్రి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని ఆలయ సమీపం లోని పెన్‌గంగాలో స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. కార్తీక మాసంలో ప్రత్యే కంగా ఇక్కడ నుండే హనుమాన్ మాలధారణ చేయడంతో పాటు హనుమాన్ భక్తులు ఆలయంలోనే ఉండి ప్రత్యేక పూజలు చేస్తారు. పాదయాత్రగా వచ్చే భక్తులకు ఆలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో ఆ రోజు మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొం టుంది. కాగజ్‌నగర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమై పాదయాత్రగా వచ్చే భక్తులకు పాలు, పండ్లు, ఫలహారాలు అందజేస్తారు. మహాపాద యాతలో పాల్గొనే భక్తులకు ఆలయ కమిటీతో పాటు సిర్పూర్ (టి), కాగజ్‌నగర్, కౌటాల, తదితర ప్రాంతాలలోని వ్యాపారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వ ర్యంలో తాగునీరు.పాలు, పండ్లు, ఫలహారాల పంపి ణీకి రహదారి మధ్యలో ఏర్పాట్లు చేస్తున్నారు. సిర్పూర్(టి) మండలంలోని వెంపల్లి గ్రామం నుంచి వేంపల్లి రైల్వే గేటు, అటవీ ప్రాంతంలోని భీమన్న ఆలయం, పెద్దబండ గ్రామ సమీపంలో, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాల యం, పెట్రోల్ పంపు, బెస్తకాలనీ, మేషన్ కాలనీ, ఎస్సీ కాలనీ, బస్టాండు, డౌనల్ ఏరియా, మధ్య వాగు ప్రాంతాలతో పాటు దారి పొడవున భక్తులకు పాలు, పండ్లు, తాగునీరు, అల్పాహారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో హరితహారం కార్యక్రమం

- ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేలా 'స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ రేటింగ్'
- ఈ యేడాది జాతీయ స్థాయిలో ఎంపికకు కృషి
- విద్యార్థులు మౌలిక వసతులు కల్పన

**జన్నారం, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు కేంద్ర విద్యాశాఖ 'స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ రేటింగ్' పథకాన్ని అమలు చేస్తోందని మండలంలోని చింత గూడ జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు సీఆర్పీ నరసయ్య అన్నారు. గురువారం చింతగూడ ప్రభుత్వ పాఠశాలలో నీటి వసతి, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణహిత పరిసరాలు, మొక్కలు, చెట్లతో పచ్చదనంతో విలసిల్లేలా స్కూల్ ప్రాంగణాలు మేటిగా ఉండేలా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. జాతీయ స్థాయిలో ఎంపికైతే అలాంటి ప్రభుత్వ పాఠశాలలకు నగదు ప్రోత్సాహకాన్ని అందించి ప్రోత్సహించనుందన్నారు. జిల్లా స్థాయి ఎంపికకు 3 స్టార్ రేటింగ్‌కు 6 పాఠశాలలు, 4 చుక్కలకు రాష్ట్రస్థాయిలో 20, 5 చుక్కల రేటింగ్‌కు జాతీయ స్థాయిలో 200 పాఠశాలలను



ఎంపిక చేయనున్నారు. ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్దేశిత పోర్టల్ లో పాఠశాలల హెచ్ఎంలు(హెడ్మాస్టర్లు) వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. నీటి వసతి, టాయిలెట్లు, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం, ప్రవర్తన మార్పు, సామర్థ్యాల నిర్మాణం (కెపాసిటీ బిల్డింగ్), నిర్వహణ, తదితర 60 అంశాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన పాఠశాలలకు లక్ష రూపాయల చొప్పున నగదు అందజేస్తారన్నారని ఆయన వివరించారు. అందుకోసం ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లాలో ధాన్యం
# కొనుగోలు ప్రారంభం
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 317 వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని అన్నారు. నేటి వరకు జిల్లాలో 10 సోయాబీన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించడంతోపాటు, ఈరోజు వరకు మొత్తం 29 వేల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పంటను రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. వివిధ ఏజెన్సీల ద్వారా అన్ని పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం వచ్చాక అమ్మాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ అందించే పూర్తి మద్దతు ధర అందుతుందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని నష్టపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## నారీ శక్తిలో పోలీసుల అవగాహన

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు గురువారం నారీ శక్తి మహిళా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా పోలీసులు రోడ్లపై ద్విచక్ర వాహనాలకు రోడ్డు నిబంధనలు హెల్మెట్ లైసెన్స్ పై అవగాహన కల్పించి మహిళలకు దొంగల పట్ల అపరిచితుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన అక్రమ గంజాయి గుట్కా వంటి రవాణా రవాణా వంటి కళ్ళకు కనిపించిన 100 నెంబర్‌కు వెంటనే ఫోన్ కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పోలీస్ అమరవీరులను స్మరించుకోవాలి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం కాగజ్‌నగర్ పట్టణంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డీఎస్పీ వహిదుద్దీన్ ప్రారంభించగా ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పెద్ద సంఖ్యలో పాల్గొనందుకు డీఎస్పీ అభినందనలు తెలిపారు.

**కొవ్వొత్తుల ర్యాలీ...**
**సిర్పూర్(టి) :** పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు, యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండు నుంచి ప్రారంభమై పలు వీధుల గుండా కొనసాగి పోలీసు స్టేషన్‌కు చేరు కుంది. కార్యక్రమంలో ఏఎస్సై రాములు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**జైనూర్ :** జైనూర్ పోలీస్‌స్టేషన్‌లో రిమ్స్ ఆదిలాబాద్ సమన్వయంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 61 యూనిట్ల రక్తం సేకరించామని సీఐ రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం గొప్ప



మానవతా సేవ అన్నారు. ఒక యూనిట్ రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు రవికుమార్, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, టీజీఎస్పీ ఫోర్స్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రన్ ఫర్ యూనిటీ

**మందమర్రి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీసులు నిర్వహించే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మందమర్రి పోలీసుల ఆధ్వర్యంలో "జాతీయ ఏక్తా దివస్" వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. జాతీయ సమైక్యతను చాటిచెప్పే 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని మందమర్రి పోలీస్ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఎస్ ఐ మాట్లాడుతూ 2కె రన్ శుక్రవారం ఉదయం 07:00 గంటలకు సింగరేణి గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ వరకు ఉంటుందని దీనిలో పట్టణ ప్రజలతో పాటు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**భీమిని, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
భీమిని మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందిన చిర్రం కార్తీక్ కుటుంబ సభ్యులను కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం పరామర్శించారు. గురువారం భీమిని లోని బాధిత కుటుంబ సభ్యులను కలిసి సంఘటన వివరాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు కుల సంఘం తరపునా ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే జిల్లా కురుమ సంఘం తరఫున ఆర్థికంగా ఆదుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కురుమ సంఘం నాయకులు రమేష్, మల్లయ్య, పోషం, తిరుపతి, రాజయ్య, చిర్రం పర్వతాలు పాల్గొన్నారు.





# వర్షాలతో దెబ్బతింటున్న పత్తి, సోయా పంటలు

- ఆందోళనలో పత్తి, సోయా, మొక్కజొన్న రైతులు
- భారీ వర్షానికి తడిసి ముద్దయితున్న పంటలు..

**కుభీర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
కుభీర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతులు సోయా అరబెట్టగా బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా సోయా గింజలు తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుంది. దీంతో తడిసిన ధన్యన్ని ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు. అరుగాలం కష్ట పడి పండించిన పత్తి, సోయా పంటలు గత ముదు నాలుగు రోజుల నుంచి మండలంలో భారీ వర్షాలు కురావడంతో పంటలు పూర్తిగా దెబ్బతినడం జరిగింది.దింతో రైతులు వన అనక ఎండనక కష్ట పడి పండించిన పంటలు తడిసి పోవడం చూసి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుభీర్ మండలంలో దాదాపుగా 22వేల ఎకరలో సోయా, పత్తి24వేల ఎకరలో పంటలు సాగుచేయడం జరిగింది.ముఖ్యంగా మండలంలో పత్తి తర్వాత సోయా రెండు పంటలు సాగు విస్తీర్ణం లో చేస్తారు. ఇప్పటికే గత నెలలో కురిసిన వర్షాల కారణాల వల్ల సోయా పంట పూర్తిగా దెబ్బతిని రైతులకు ఆర్థిక నష్టన్ని మిగిలించింది. ఐతే ఉన్న కాస్త పంటలను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో రైతులు చేసేది ఏమి లేక ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోతున్నారు. ఇదే క్రమంలో పత్తి పంటను సాగు చేస్తున్న రైతులు వర్షాలతో పత్తి తీసేందుకు కూలీలు దొరకక వర్షానికి నానిపోయి రంగు మరే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. దీంతో ఏరిన పత్తిని అమ్ముకోవడానికి కచ్చితంగా కిసాన్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారాని అన్నారు. పత్తి పంటను సాగుచేసిన రైతులు కిషన్ యాప్‌లో నమోదు చేసిన తరవాతే సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోళ్ల కేంద్రలో పత్తిని విక్రహించే అవకాశం ఉంది. దీంతో పత్తి, సోయా పంట రైతులు ఈ ఏడాదిలో కష్టాలు తప్పడం లేదని రైతులు కంటి తడి పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# అక్షరాస్యతతోనే ఆర్థికాభివృద్ధి

## జిల్లా వయోజన శాఖ అధికారి పురుషోత్తం

**వేమనపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
అక్షరాస్యతతోనే కుటుంబ ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ అన్నారు మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉల్లాస్‌లో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో మాట్లాడుతూ వేమనపల్లి మండలంలోని ప్రతి ఒక్కరు అక్షరాస్యతను కలిగి ఉండేలా ఇంట్లో వారందరూ చదువుకొని ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని కుటుంబ పెద్దకు చదువు అవసరమని ఆర్థికంగా ఎదిగేందుకు చదువు ఎంత దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ వేలిముద్ర నుండి సంతకం పెట్టడం చిన్నచిన్న పదాలను నేర్చుకోవడం కోసమే అమ్మకు అక్షరమాల కార్యక్రమం అని అన్నారు ప్రతి గ్రామం నుండి ఇద్దరు ఓబీలు మరియు వివోఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి కావలసిన సామగ్రిని అందజేయడం నిరక్షరాష్యులను అక్షరాస్యులుగా మార్చడం కొరకు వాలంటరీ టీచర్స్ లను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వారు గ్రామంలోని నిరక్షరాక్షలను అక్షరాస్యులుగా మార్చటం వారి బాధ్యతని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంఈఓ శ్రీధర్ రెడ్డి ఏపీఎం ప్రమోద, సెర్ప్ సిఆర్పీలు తిరుమల, అమీనా, వయోజన విద్యాశాఖ డిఆర్పీలు సుమన్ వివోఏలు, ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ముంచేసింది

- పంటలన్నీ నీళ్లపాలు
- తడిసిముద్దయిన పత్తి
- ఆదుకోవాలని కోరుతున్న రైతులు

**మామిడి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటలను కన్నీళ్లతోనే కాలం వెళ్ళదీస్తున్నారు. అకాల వర్షాలు రైతులకు శాపంగా మారి చేతికి వచ్చిన పంటలు తడిసి ముద్ద అవుతుండడంతో రైతులు దిగులుగా కూర్చుంటున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రెండు రోజుల నుంచి అకాల వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లోని మొక్కజొన్న వరి ధాన్యం తడిసిపోయినాయి. చేతికి వచ్చిన వరి పంట ఈదురు గాలుల బీభత్సవంతో నేలకొరగడంతో అన్నదాతలు పడుతున్న అవస్థలు ఆ వరుణ దేవుడికి తెలియాలి. కంటిమీద కునుకు లేకుండా మొక్కజొన్న, పత్తి, సోయా పంటలను కాపాడుకుంటే



కష్టార్జితం నీళ్ల పాలవుతున్నాయి. ముఖ్యంగా సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆలోచనలో పడుతున్నారు రైతులు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అక్కున చేర్చుకుని తడిసిన పంటలను కొనుగోలు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



# నయాబాదిలో కార్డన్ సెర్చ్

**ముధోల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని నయాబాదిలో గురువారం వేకువజామున పోలీసులు భారీ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు బృందాలతో కలిసి ఈ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా మొత్తం 31 ద్విచక్రవాహనాలు, 8 ఆటోలు, 6 ఫోర్‌వీలర్లను పత్రాలు లేని కారణంగా స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగాసీఐ మల్లేష్ మాట్లాడుతూ.. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పత్రాలు లేని వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, శాంతిభద్రతల కోసం పోలీసులు పనిచేస్తారన్నారు. వాహనదారులు విధిగా లైసెన్స్‌తో పాటు వాహన సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు వాహనాలను నడపాలని సూచించారు. చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని అన్నారు .చెడు వ్యసనాలను మాని యువత సన్మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రుల కలలను సహకారం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేపట్టినట్లయితే పోలీసులకు సమాచారం అందివ్వాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి సంఘటన జరిగిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సెస్,తానూర్ఎస్సై జుబేర్, లోకేశ్వరం ఎస్సై అశోక్ ,బాసర ఎస్సై శ్రీనివాస్, గంగదర్ తో పాటు సుమారు 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గుడుంబా నిర్మూలనకు


# యువత ప్రతిజ్ఞ

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
పెంచికల్‌పేట్ మండలం అగర్‌గూడ గ్రామంలో గుడుంబా, నాటుసారా అమ్మకాలు, వినియోగాన్ని పూర్తిగా నివారించడానికి గ్రామ యువకులు ముందుకు వచ్చి ప్రతిజ్ఞ చేశారు. నేటి నుంచి గ్రామంలో గుడుంబా, నాటుసారా అమ్మరాదని తామంతా సహకరిస్తామని శపథం చేశారు. యువకుల చొరవను గ్రామ మహిళలు అభినందించారు. గ్రామంలో ఇప్పటి నుంచి ఎవరైనా గుడుంబా విక్రయించినా చట్ట పరమైన చర్యలు తీసుకునేలా చేస్తామని యువకులు హెచ్చరించారు.

# ఏపీఓపై చర్యలు తీసుకోవాలి

## ఫీల్డ్ అసిస్టెంట్ల డిమాండ్

**మందమర్రి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాల్లో కోత విధించిన ఏపీఓ నవీన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్‌కు ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య మాట్లాడుతూ మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ల అక్టోబర్ నెల వేతనం నుండి 250/- ప్రతి ఒక్కరి నుండి మినహాయించారని, కారణాలు చెప్పకుండా వేతనాలలో కోత విధించడం సరైంది కాదన్నారు. ఇది ఇలా ఉండగా సారంగపెల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కు 1397/- శంకర్పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కు 1011/రూ అధిక మొత్తంలో వేతనాలలో కోత విధించడం సరైనది కాదన్నారు. సరైన కారణాలు చూపకుండా, సమాచారం లేకుండా వేతనాలలో కోత విధించిన ఏపీఓపై కఠిన చర్యలు చర్యలు తీసుకొని తమ వేతనం తమకు ఇప్పించాలని వారు అధికారులను కోరారు. వినతి పత్రం అందజేసిన వారీలో ఫీల్డ్ అసిస్టెంట్లు సత్యనారాయణ, రాజేందర్, శంకరయ్య, బాపు, జ్యోతి పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఉన్నత విద్యాసంస్థల బంద్ జిల్లాలో చేపట్టారు. గురువారం పట్టణంలోని గర్ల్స్ జూనియర్ కాలేజ్ బాయ్స్ జూనియర్ కాలేజ్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సందర్శించి బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమొల్ల కిరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెట్టి గణేష్ మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం స్కాలర్షిప్లను చెల్లించకుండా విద్యార్థులను ఉన్నత చదువుకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. నాలుగేళ్లలో ఎనిమిది వేల కోట్ల మేరకు స్కాలర్షిప్ లు ఫీజు రియంబర్స్మెంట్స్ పెండింగ్ పడ్డాయని అన్నారు. విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా దీపావళి వరకు రూ. 1200 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి మాట తప్పారని అన్నారు. ఏళ్ల తరబడి స్కాలర్షిప్పులు రాకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆర్థిక భారాలు మోయాల్సి వస్తుంది మరోవైపు బడ్జెట్ కళాశాలలు మూతపడే పరిస్థితి నెలకొన్నది. కావున రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా కళాశాలలపై విజిలెన్స్ దాడులకు ఆదేశించడం ప్రభుత్వ అనాగరిక చర్య అని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్య సంస్థల్లో మౌలిక సదుపాయాలను సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాని పక్షంలో రానున్న రోజుల్లో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పెందుర్ సునీల్, నాయ కులు బండు అర్జున్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆశిష్, కిరణ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు

■ ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు..
■ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శశిధర్ రాజు

**మంచిర్యాల, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శశిధర్ రాజు తెలిపారు. 2024- 25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు అవకతవకలలో భాగస్వామ్యులైన రామారావు పేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్



యజమానులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, 8 మంది రైతులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ జైపూర్ పోలీస్ స్టేషన్‌లో 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నంబర్ 207/25 నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో 1 కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని, జిల్లాలో 740 ఎకరాలలో 6 వేల 322.6 క్వింటాళ్ల ధాన్యమును 8 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 1 కోటి 39 లక్షల రూపాయలు జమ చేసినట్లుగా ఆన్లైన్ ప్యాడి ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో తప్పుడు సమాచారాన్ని నమోదు చేశారని, వీటితో పాటు రవాణా ఖర్చుల కింద 1.90 లక్షల రూపాయల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేశారని తెలిపారు. జైపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ. ఎస్. డి. శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాప మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఉత్తర తెలంగాణ జిల్లాలోని అతి ప్రాచీనమైన అడెల్లి పోచమ్మ నూతన ఆలయంలో పోచమ్మ విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం అడెల్లి పోచమ్మ సందర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఈనెల ఏడు నుంచి నిర్వహించే వేడుకల నిర్వహణపై పాలక కమిటీ సభ్యులకు అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది కలకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షాల వల్ల తడిసిన వడ్లు మొక్కజొన్న సోయపంటలను ప్రభుత్వం నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను కలిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తడిసిన పంటను కొనుగోలు చేయాలని కోరారు. తేమ శాతం నిబంధనలను సడలిస్తే రైతులకు ప్రయోజనం ఉంటుందని ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## నేడు 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినమైన జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నేడు ఉదయం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉట్నూర్ ఏఏస్పీ కాజల్ సింగ్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి రన్నింగ్ కార్యక్రమం జరుగుతుందన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ ప్రాజెక్టుల పరిసరాలకు ఎవరూ వెళ్లరాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రదేశాలకు ఎవరూ వెళ్లవద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు తమ పశువులను నది, వాగుల దారుల్లోకి తీసుకెళ్లకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షణలో భాగంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీటితో కడెం, గడ్డెన్న, స్వర్ణ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తనున్న నేపథ్యంలో దిగువ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి చేపలు పట్టేవారు, రైతులు, ఇతరులు వెళ్లకూడదని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ఎన్‌డిఆర్ ఎఫ్ టీంలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132 ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.



## రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ

### మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని, నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాలలో రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రేషన్ సన్న బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు ఒక వేలిముద్ర ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఏ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు కలిగి ఉన్నారో అక్కడ మాత్రమే వేలిముద్రతో నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడుతుందని, పోర్టబిలిటీ విధానం ద్వారా ఇతర షాపులలో రేషన్ బియ్యం పొందే వారికి నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడదని, రేషన్ కార్డుదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.




## నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి



**నార్నూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నాణ్యమైన విత్తనలతోనే పంట దిగుబడి వస్తుందని మాజీ జడ్పీటీసీ రూపావంతి జ్ఞానోబా పుష్కర్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం కొత్తపల్లి హెచ్ గ్రామంలో సీడ్స్ క్రాఫ్ట్ అగ్రి జెనెటిక్ కంపెనీ ఆధ్వర్యంలో విత్తనాల సాగుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రైతులు మోసపోకుండా ప్రభుత్వం గుర్తించిన కంపెనీల ద్వారా విక్రయిస్తున్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి పంట సాగు చేయాలని సూచించారు. పంట సాగు చేసేటప్పుడు వ్యవసాయ అధికారులు, విక్రయించే డీలర్ల సలహా సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ ఏడాది జమీందార్ పత్తి విత్తనాలు వేసుకున్న రైతుల పంటలు సంతృప్తిగా ఉన్నాయన్నారు. ఒక్క మొక్కకు కనీసం 80 నుంచి 100 పూతకాత కాసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్స్ అధికారి రవి, రైతులు రాములు, తెలంగాణ రావు, డీలర్స్ ఉన్నారు.

# సోయా కొనుగోలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంతో పాటు సారంగాపూర్, దిలావర్‌పూర్, నర్సాపూర్ మండలాల్లో ప్రభుత్వం మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోయా కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. సోయ పండించిన రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని పంటను విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకన్ రెడ్డి. బిజెపి నాయకులు చంద్రకాంత్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి ఎఫ్ఎసిఎస్ చైర్మన్ ధర్మాజీ రవీందర్ బిజెపి నాయకులు మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు. నిర్మల్ ఎమ్మెల్యే గన్‌మెన్ సుదీర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం నిర్మల్ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నిజాంబాద్లో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అంతకు ముందు అదే జిల్లాలో తడిసిన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభుత్వం రైతులు తడిసిన పంటను నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**ఇచ్చోడ, అక్టోబర్ 30**
అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో నిర్మల్ నుంచి గుడియాత్నూరుకు వెళ్లే మార్గంలో హెచ్.పీ గ్యాస్ సమీపంలో 53 ఏళ్ల సంగారం అనే వ్యక్తి మేక అడ్డురావడంతో బైక్ పై నుంచి కిందపడిపోయాడు. ఈ ఘటనలో వ్యక్తికి ముఖం, కుడి కాలుకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం, మెరుగైన వైద్యం కోసం అతన్ని అదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు.

## షిర్డీకి పాదయాత్ర ప్రారంభం

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని గండి రామన్న సాయిబాబా ఆలయం నుండి మహారాష్ట్రలోని శిరిడి సాయిబాబా ఆలయం వరకు నిర్వహిస్తున్న 11వ పాదయాత్రను అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. సాయినామస్మరణతో ఈ పాదయాత్ర ప్రతిరోజు 30 కిలోమీటర్లు నిర్వహించడం జరుగుతుందని సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ లోగో కళ్యాణం కోసం ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.





## సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు
# కేంద్రాలు ప్రారంభం

■ నాణ్యమైన పత్తికి మద్దతు ధర
■ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి, పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు. పత్తి రైతులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మద్దతు ధర అందివ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటను మొత్తం సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారానే సేకరించాలని అన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని సూచించారు. పత్తి పంటను అమ్మేందుకు వచ్చిన రైతుతో మాట్లాడుతూ, సాగు చేసిన విస్తీర్ణం, పంట పెట్టుబడి, దిగుబడి, తదితరాంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాకు 8 వేల 110 రూపాయల మద్దతు ధర అందిస్తుందని అన్నారు. పత్తి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ప్రకారం అమ్మి, మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు తమ పంటను అమ్మి, రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట అమ్మకానికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు.



**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే ఏలేటి**
పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను అందించాలని పేర్కొన్నారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జంగాలని చెప్పారు. రైతులకు తమ పంటను అమ్మేందుకుగాను కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పిస్తూ ఉండాలని చెప్పారు. పత్తి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమయానికి పత్తి పంట కొనుగోలును పూర్తి చేస్తూ ఉండాలని సూచించారు. తేమశాతం లేని పంటను తీసుకువస్తే రైతులు మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు. పత్తి పంట కొనుగోలు విధానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకుముందు పత్తి పంట కొనుగోలు ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## నాణ్యమైన భోజనం అందించాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
డిప్యూటీ డైరెక్టర్ (ఉట్నూర్) అంబాజీ జాదవ్ గురువారం జిల్లా కేంద్రంలోని కోలాం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలో శానిటేషన్ పరిస్థితులు, టాయిలెట్లు, వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న భోజనాల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. అలాగే స్టోర్ రూమ్, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు పురోగతిని తెలుసుకున్నారు. నవంబర్ 1 నుండి ప్రతి రోజు పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, వార్డెన్ ప్రభాకర్, సీఆర్టీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు సన్మానం

**బెల్లంపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఆర్పీఎఫ్ అవుట్ పోస్ట్‌ను గురువారం రామగుండం ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ విజిట్ చేశారు. ఆయన రికార్డులు తనిఖీ చేశారు. క్రైమ్ వివరాలు తెలుసుకున్నారు. బెల్లంపల్లి ఆర్పీఎఫ్ మోహన్ వివరాలు తెలిపారు. అయితే ఇన్స్పెక్టర్ వచ్చిన విషయం తెలిసిన మాదిగ హక్కులదండోరా నేతలు వచ్చి ఈ సందర్భంగా శాలువాకప్పి పూల పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజం మాదిగ, ఎక్స్ కౌన్సిలర్ లింగంపల్లి రాములు, సీనియర్ నాయకులు కనకరాజు, బెల్లంపల్లి పట్టణ



అధ్యక్షులు కాంపెల్లి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల నరేష్, కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.




## నవజాత శిశు సంరక్షణపై
# వైద్య సిబ్బందికి శిక్షణ

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన "నవజాత శిశు సంరక్షణ" శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించడం లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ శిక్షణను ఎయిమ్స్, బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయని తెలిపారు. మూడు రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో 300 మంది వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణ అందించారని, రాబోయే ఏడాది పాటు ఈ సంస్థలు సాంకేతిక సహాయం అందించనున్నాయని కలెక్టర్ వివరించారు. శిక్షణలో నవజాత శిశు పునరుద్ధరణ, తల్లిపాలు అందించే ఉత్తమ పద్ధతులు, శిశు సంరక్షణకు సంబంధించిన తాజా వైద్య విధానాలపై నిపుణులు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారని తెలిపారు. అనంతరం శిక్షణలో ప్రతిభ కనబరిచిన వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు, బహుమతులు, స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నదాత నోటికాడి బుక్క నేలరాలింది



**'మొంథా' తుఫాన్‌తో రైతులు ఆగం**

**ముథోల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నోటికాడికి వచ్చిన వరి పంట మొంథా తుఫాన్ ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులకు తోడు జోరుగా కురిసిన భారీ వర్షాల దెబ్బకు నేలవాలడంతో ఆరుగాలం కష్టపడ్డ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముథోల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో వరి పంటలు నేలవాలడంతో రైతులు గోస పడుతున్నారు. కోత, కంకి, సుంకు దశలో ఉన్న వరి పంట మొత్తం నేలవాలడంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. కోతలు కోయాలనుకున్న వరి పంట మొంథా తుఫాన్ దెబ్బకు పూర్తిగా నేల వాలి ధ్వంసమై పంట చేతికందని పరిస్థితి ఉంది. మండలంలో ఎక్కువగా మాగాణపై ఆధారపడ్డ రైతులు ఖరీఫ్ లో వరి పంటను నాటడంతో సమృద్ధిగా కురిసిన వర్షాలకు మంచి పంట వస్తుందనుకున్న రైతన్నలకు అనుకోకుండా వచ్చిన మొంథా తుఫాన్ రైతులను నిండాముంచిదంటున్నారు. తుపాను కారణంగా నోటికాడికొచ్చిన వరి పంట నేలవాలి చేతికందని పరిస్థితి ఉండటంతో ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఏలేటి

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ప్రతిపక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర రెడీ గురువారం ధర్మారం గ్రామం లో చుట్టుపక్కల వరి ధాన్యం కొనుగోలు కేంద్రలని సందర్శించి, పరిశీలించారు. తుఫాన్ ప్రభావం వల్ల కూరిసీన వర్షనికీ తడిసీన వరి ధాన్యం రాసూలను చుసీ చలించి పోయారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, తడీసీన ధాన్యం ఎటు వంటి షరతులు లెకుండా కోనుగోలు చేయ్యాలి అనీ ప్రభుత్వానికీ, జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతు తడిసిన ధాన్యం నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ఆదుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట రైతులు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**మండమర్రి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
మండల పరిధిలోని సారంగపల్లి రెవెన్యూ గ్రామ శివారులో గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నేలకొరిగిన వరి, పత్తి చేలను జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు నేలకొరిగిన వరిపొలాల నుండి నీటిని పూర్తిగా తొలగించాలని, వరి కొయ్యలను నిటారుగాపైకి లేపి కుచ్చులుగా కట్టుకోవాలని తద్వారా గాలి బాగా ఆడి కోత దశలో ఉన్న వరి పైరుకు ఎటువంటి బ్యాక్టీరియా శిలీంద్రపు జాతి తెగుళ్ల ఆశించకుండా ధాన్యము నాణ్యతను కాపాడవచ్చన్నారు. అదేవిధంగా పంట నష్టము పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించి రెండు మూడు రోజులలో పూర్తిస్థాయి సర్వేను మండల వ్యవసాయ అధికారుల ద్వారా చేపడతామని రైతులు అధైర్యపడవద్దని తెలిపారు. అనంతరం పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడంలో ప్రతి రైతు మొబైల్ ప్లే స్టోర్ నుండి కపాస్ కిసాన్ అనే ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని స్లాట్ బుకింగ్ విధానం ద్వారా సిసిఐ కేంద్రాలకు వెళ్లాలని, కేవలం స్లాట్ బుకింగ్ పొందిన రైతుల వాహనాలను మాత్రమే సిసిఐ లో అనుమతించడం జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుకింగ్ సమయంలో ఓటీపీలు రావడంలో ఇబ్బందులు ఉన్నట్లయితే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మొబైల్ నెంబర్ల మార్పు ప్రక్రియ చేసుకొని ఓటీపీలు పొంది స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తిని సిసిఐ కేంద్రాల వద్దకు తీసుకెళ్లాలని రైతులను కోరారు. కొద్ది రోజుల పాటు పంట కోతలు నిలిపి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దపెల్లి వెంకటేశం, నసీరుద్దీన్, మహిపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత సమ్మేళనాన్ని
# విజయవంతం చేయాలి

**నార్నూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లో నవంబర్ 8,9వ, తేదీలలో నిర్వహించనున్న మూడవ జాతీయ సమైక్యత సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జై భారత్ జిల్లా కోఆర్డినేటర్ పేందోర్ దీపక్ పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం గాంధీ చౌరస్తా వద్ద జై భారత్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు దున్న లక్ష్మేశ్వర్ అధ్యక్షతన సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జాతీయ ఉద్యమస్ఫూర్తితో భారత జాతిని ఏకం చేసేందుకు మతోన్మాదాన్ని నిర్మూలించేందుకు, స్వామి వివేకానంద కలలు నిజం చేసేందుకు ఈ సమ్మేళనం జరగనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, మాజీ జడ్పీటీసీలు హేమలత బ్రిజ్జిలాల్, రూపావంతి జ్ఞానోబా పుష్కర్, జేపీసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, దిగంబర్, రాథోడ్ సుభాష్, హైమద్,అసన్ ఖాన్, యశ్వంత్ రావు, మహమ్మద్ ఖురేషి, రాహెల్ ఖాన్, నేతాజీ తదితరులు ఉన్నారు.

# ముధోల్‌లో నేడు 2-కేరన్

**ముధోల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముధోల్ పోలిస్ ఆధ్వర్యంలో ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ శుక్రవారం ఉదయం 6గంటలకు నిర్వహిస్తున్నట్లు ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ఒక్క ప్రకటనలో తెలిపారు. స్థానిక పోలిస్ స్టేషన్ నుండి 2కే రన్ ప్రారంభమై, ఐలమ్మ చౌక్ వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల యువతి, యువకులు, హాజరై విజయవంతం చేయాలని ఎస్ఐ కోరారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**తాండూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషి చేయాలని మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య సూచించారు. మండలంలోని రేచిని పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మౌలిక వసతుల గురించి విద్య, వివిధ అంశాలపై సూచనలు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు రజిత, హర్షిత గత సంవత్సరం సీఎం కప్ క్రీడా పోటీలలో స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపిక కాగా వారిని ప్రోత్సహిస్తూ మిగతా విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని అవార్డులు సాధించాలని కోరుతూ క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ మల్లేశం, ఇన్చార్జి హెచ్ఎం బగ్గని రవికుమార్ పాల్గొన్నారు.



## నేలకొరిగిన వరి పంట
# రైతు కంట కన్నీరు



**లోకేశ్వరం, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటలను కన్నీళ్లతోనే కాలం వెళ్లదీస్తున్నారు.అకాల వర్షాలు రైతులకు శాపంగా మారి చేతికి వచ్చిన పంటలు తడిసి ముద్ద అవుతుండడంతో రైతులు దిగులుగా కూర్చుంటున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రెండు రోజుల నుంచి అకాల వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసిపోయినాయి. చేతికి వచ్చిన వరి పంట ఈదురు గాలుల బీభత్సవంతో నేలకొరగడంతో అన్నదాతలు పడుతున్న అవస్థలు ఆ వరుణ దేవుడికి తెలియాలి. కంటిమీద కునుకు లేకుండా మొక్కజొన్న, పత్తి, సోయా పంటలను కాపాడుకుంటే కష్టార్జితం నీళ్ల పాలవుతున్నాయి.ముఖ్యంగా సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆలోచనలో పడుతున్నారు రైతులు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అక్కున చేర్చుకుని తడిసిన పంటలను కొనుగోలు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు
# నడిపితే కేసులు నమోదు

**నార్నూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే చట్టరీత్యా చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని నార్నూర్ ఎస్సై అఖిల్ హెచ్చరించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాన్నాపూర్ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని, వాహనదారులు, ప్రయాణికులు మద్యం సేవించి ప్రయాణం చేయరాదని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను గమ్యస్థానానికి సురక్షితంగా చేరవేయాలన్నారు. నిబ్బందులను ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. మైనర్లు వాహనాలను నడుపవద్దని సూచించారు. పలువురు వాహనదారులకు చాలన్లు విధించారు. పెండింగ్ లో ఉన్న చాలాన్లను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.





## ఉపాధ్యాయుడిగా మారిన
# జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిత్యం దావాలు, వాదనలు వింటూ తీర్పులు వెలువరించే జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు గురువారం ఉపాధ్యాయుడిగా మారారు. ఆదిలాబాద్ జిల్లా న్యాయస్థానాల్లో న్యాయవాదులుగా పని చేసే పలువురు.. న్యాయశాఖ నిర్వహించనున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. దీంతో అభ్యర్థులకు అవసరమైన మెటీరియల్స్ను పీపీ రమణారెడ్డి సమకూర్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు పాల్గొని ఏపీపీ అభ్యర్థులకు మెటీరియల్స్ అందజేశారు. అనంతరం ఆయన వారికి పాఠాలు బోధించారు. పరీక్షల్లో అర్హత సాధించాలంటే మెళకువలు అభ్యసిస్తే తప్పకుండా విజయం సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీస్సీ శర్మ, చందూసింగ్, ప్రభుత్వ న్యాయవాది దయాకర్, పీపీ రమణారెడ్డి, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలో పడ్డ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

**బోథ్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల వద్ద గురువారం సాయంత్రం ట్రాన్స్ ఫార్మర్ గద్దె కూలి డ్రైనేజీ లో ట్రాన్స్ ఫార్మర్ పడిపోయిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అధిక వర్షం వల్ల గద్దె కూలి ట్రాన్స్ ఫార్మర్ డ్రైనేజీ లో పడిపోవడం తో సోనాల లోని పాత బస్ స్టాండ్ కాలనీకి విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు తెలిపారు. విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ పడిపోవడం వలన దాని నుండి ఆయిల్ కూడా లీక్ అవుతుంది. మరమ్మత్తులు రేపటి వరకు పూర్తి చేస్తామని అన్నారు. ప్రస్తుతం విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున ప్రజలు సహకరించగలరు అని అధికారులు కోరారు.



# దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు



**నార్నూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పీడియాట్రిక్, టీబీ నివారణ వైద్యుడు జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం బాబేఝరి గ్రామంలో ఎక్స్‌రే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి, షుగర్, క్యాన్సర్, డయాలసిస్, హెచ్ఐవీ, పొగ, మద్యం సేవించి అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను గుర్తించి ఎక్స్‌రేతోపాటు స్కానింగ్ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమలత, బాలసుబ్రమణ్య స్వామి, వైద్య సిబ్బంది చరణ్ దాస్, జాదవ్ సుదర్శన్, తిరుపతి, శ్రీనివాస్, హిమ బిందు, మాన్కు బాయి, ఈశ్వరి, నాందేవ్, అమృత్ రావ్, అంగన్వాడీ టీచర్ నీలాబాయి, ఆశా కార్యకర్తలు రమాదేవి, గంగుబాయి, రూపాబాయి పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు
# మౌలిక సదుపాయాలు కల్పించాలి

- నేడు నేషనల్ యూనిటీ డేను నిర్వహించాలి
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల అధికారులతో ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సి పాల్స్, అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో సెల్ టవర్స్ ఏర్పాటు చేయడం ద్వారా డిజిటల్ క్లాసులు, ఆన్లైన్ పాఠాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా, గణిత నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శుక్రవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "నేషనల్ యూనిటీ డే" నిర్వహించి, "నశా ముక్త భారత్" ప్రతిజ్ఞను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది అంద రూ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని, సుమారు 480 మంది విద్యా ర్థులకు టీమ్‌ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని నిరం తరం పర్యవే క్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ నేషనల్ ఎడ్యుకేషనల్ సొ సైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని, సుమారు జిల్లా స్థాయి కమిటీ నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ మార్గ దర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నా రు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, డిఆర్డీఓ రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గణేష్ జాదవ్, భూగర్భ జలశాఖ అధికారి శ్రీవల్లి, ప్రిన్సిపాల్స్ ఆంజనేయులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో అన్నదాతల్లో ఆందోళన

**కుభీర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
అకాల వర్షం కుభీర్ మండల రైతాంగానికి కన్నీళ్లు తెప్పి స్తోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చిన నేపథ్యంలో అమ్ముకుందామనుకునే సమయంలో వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ప్రకృతి కన్నెర్ర చేయడం, సోయా చేతికి వచ్చి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం తో సోయా పంట రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. నెల రోజులుగా సోయా పంట చేతికి వచ్చినప్పటికీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను తెరవకపోవడంలోని ఆంతర్యం ఏమి టో రైతులకు అర్థం కావడం లేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రాత్రి కురిసిన





అకాల వర్షానికి కుభీర్‌లోని మార్కెట్ యార్డులో కుప్పలు వేసిన సంచులు తడిసి ముద్దయ్యాయి. పైనుంచి పాలిథిన్ కవర్లు కప్పినప్పటికీ కింది నుంచి వర్షపు నీరు చొచ్చుకు వచ్చి తడిసిపోయాయి. చేలల్లో రైతులు సాగు చేసిన పత్తి పంట తీసి ఇంటికి తెచ్చుకుందామనుకుంటున్న తరుణంలో వివిధ పంటలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. మొక్కజొన్నకు మొలకలు వస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన సోయా, మొక్కజొన్న, పత్తి పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



## కలెక్టర్‌ను కలిసిన
# భీంపూర్ మండల వాసులు

**భీంపూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
భీంపూర్ మండల కేంద్రంలో పంట కొనుగోలు ఏర్పా టు చేయటం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేశా రు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షాను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో సుదూర ప్రాం తాలకు వెళ్లి పంటను అమ్ముకునే తిప్పలు తప్పయన్నా రు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం
## వీడియో ద్వారా స్పష్టం చేసిన ఎంపీడీవో

**బెల్లంపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల ఈజీఎస్ టిఏ దుగుట భార్గవ్ మరణానికి తనకు ఎ లాంటి సంబంధం లేదని బెల్లం పల్లి ఎంపీడీవో మహేందర్ గు రువారం ఓ వీడియో విడుదల చేశారు. ఈ నెల 28న జ్వరం, జాండీస్, తల సేమియా వ్యాధితో బాధపడుతూ భార్గవ్ మరణించాడు అని తెలి పారు. తాను టీఏ భార్గవ్ అంత్యక్రియలకు వెళ్లే క్రమం లో తనపై భౌతిక దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం అందిందని, దీంతో తాను అంత్యక్రియలకు వెళ్లలేదన్నారు. బెల్లంపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్, మాజీ టిఏ గో మాస శ్రీకాంత్, ఈజీఎస్ ఈసీ అనిల్ కుమార్, ఈజీ ఎస్ ఏపీవో ఎస్టర్ డేవిడ్, జునుగురు సతీష్ అనే వ్యక్తు లు తాను మామూళ్ల కోసం వేధిస్తున్నట్లు అసత్య ఆరోప ణలకు దిగుతున్నారని స్పష్టం చేశారు. ఈజీఎస్ పనుల కు సంబంధించి 145 సైన్ బోర్డులు పెట్టకుండా రూ. 5.80 లక్షలు స్వాహా చేయడంతో ఈజీఎస్ సిబ్బందికి తాను మెమో ఇచ్చి ఉన్నతాధికారులకు నివేదిక పంపిన ట్లు తెలిపారు. టిఏ భార్గవ్ మరణాన్ని రాజకీయంగా వాడుకొని తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీడి యో ద్వారా ఎంపీడీవో మహేందర్ స్పష్టం చేశారు.

# సదర్‌మాట్ బ్యారేజీ పరిశీలన

**ఖానాపూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు గ్రా మాలను గురువారం మండల అధికారులు పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను ప్రభావం పరిస్థితిలను అంచనా వేయడానికి మండలంలోని మేడి పల్లి గ్రామపంచాయతీలో ఉన్న సదర్ మార్ట్ బ్యారేజీని పరిశీలించారు. అనంతరం సుర్జాపూర్, మేడమ్‌పల్లి, బాదనకుర్తి, చింతలపేట, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇల్లు పరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని మేస్త్రీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ తహసీల్దార్ సుజాతా రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్, ఎంపీ ఓ రత్నాకర్ రావు, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలువురు ఉన్నారు.



## పదవ తరగతి అనుమతులు
# రావడంతో సంబరాలు

**బెజ్జూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని పాపన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తర గతి అప్ గ్రేడ్ అయిన సందర్భంగా సంబరాలు నిర్వహిం చారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి అం దుకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెర్మ మధుకర్ ఉపాధ్యాయులు కంపెల్లి ఊషన్న తాళ్లపల్లి తిరుపతి, కమలాకర్ జాడి రాహుల్ కామెర రాహుల్ జిజియాబాయిల ను గ్రామ పెద్దలంతా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అందరి కృషివల్నే పదవ తరగతి పాపన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో



అనుమతులు తెచ్చుకున్నామని అన్నారు. విద్యార్థులు దూం ప్రాంతాలకు వెళ్లి విద్య కోసం ఇబ్బందులు పడకుండా సొంత గ్రామంలోనే పదవ తరగతి వరకు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలు తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్ముల రమేష్,తుమ్మిడె వెంకటేశం, బుజాడి బాబాజీ, దందెర గణపతి, భుజాడి రాకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దాబాలపై పోలీసుల దాడులు : మద్యం స్వాధీనం

**కోటపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మహారాష్ట్ర శివారు గ్రామాలలో అనధికారికంగా నిర్వహిస్తున్న దాబాలపై పోలీసులు గురు వారం దాడులు నిర్వహించారు. లక్ష్మీపూర్ సరిహద్దు ప్రాంతంలో జాతీయ రహదారిపై అక్రమంగా ధాబాలు ఏర్పాటు చేసి మద్యం అమ్ముతున్న వారిపై కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వ హించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని దాబా నిర్వాహకులపై కేసు నమోదు చేసిన ట్లు తెలిపారు. నెలల తరబడి దాబాలలో మద్యం అమ్ముతుండగా మామూళ్ళు అందకపో వడం వలన ప్రస్తుతం దాడులు జరిగాయని పలువురు చర్చించుకుంటున్నారు.








(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై మొంథా తుపాన్ పంజా విసిరింది. అన్నదాతలకు తీరని దు:ఖాన్ని మిగిల్చింది. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకూ ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులతో భారీ వర్షం పడగా, వేలాది ఎకరాల్లో వరి, పత్తి, సోయా పంట దెబ్బతిన్నది. మరికొన్ని రోజుల్లో ఇంటికి వస్తుందనుకున్న ధాన్యం పూర్తిగా నేలరాలిపోగా, ఇక చేలల్లోని దూది తడిసి ముద్దయ్యింది. కోటి ఆశలతో సాగు చేసిన పంటలు కళ్లముందే చేతికందకుండా పోగా, రైతాంగం కన్నీరుమున్నీరవుతున్నది. అప్పులు తీర్చే మార్గం లేక గుండెలు బాధకుంటున్నది. ప్రభుత్వం నష్టంపై అంచనా వేసి ఆదుకోవాలని వేడుకుంటున్నది.

**వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం..**

ఆదిలాబాద్ జిల్లాలో 38.8, నిర్మల్ జిల్లాలో 58.9, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 44.8, మంచిర్యాల జిల్లాలో 40.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. సుమారు 24 గంటల పాటు ఎడతెరిపి లేకుండా పడిన వర్షం చేతికి అందివచ్చే దశలో ఉన్న వరి, పత్తి పంటలను తీవ్రంగా దెబ్బతీసింది. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో కోతకోసి ఆరబెట్టిన మక్క, సోయా, వరి, పత్తి వర్షానికి తడిసిపోయాయి. మంచిర్యాల జిల్లాలో మంగళ, బుధవారం కురిసిన వర్షాలకు అన్ని మండలాలు కలుపుకొని దాదాపు 128 గ్రామాల్లో 3,351 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. చెన్నూర్, జైపూర్, మందమర్రి మండలాల్లో 788 ఎకరాల్లో పత్తి, బెల్లంపల్లి, తాండూర్, నెన్నెల, కోటపల్లి, చెన్నూర్, జైపూర్, మందమర్రి, మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్, దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లో 2,563 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. ఒక్క చెన్నూర్ మండలంలోనే దాదాపు 11 54 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

**నిర్మల్ జిల్లాలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత...**

ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద కారణంగా నిర్మల్ జిల్లాలోని ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. గడ్డెన్న వాగు, స్వర్ణ, కడెం ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో పెరగడంతో ఆయా ప్రాజెక్టుల గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదులుతున్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు గురువారం ఉదయం 18 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, సాయంత్రానికి 9 వేలకు చేరుకున్నది. దీంతో ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తి 8,812 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే కడెం ప్రాజెక్టుకు 14,932 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, రెండు గేట్ల ద్వారా 16,704 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టుకు స్వల్పంగా 2 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. ఒక గేటును ఎత్తి నీటిని వచ్చినట్లు దిగువకు వదులుతున్నారు.

**ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి కొనసాగుతున్న వరద...**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గుడిపేటలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీ వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ట మట్టం 148.00 మీటర్లు కాగా, ప్రస్తుతం 147.43 మీటర్లకు నీరు చేరింది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలుకాగా ప్రస్తుతం 18.591 టీఎంసీల నీరు ఉంది. ఎస్ఆర్ఎస్పీ నుంచి 5000 వేల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుంచి 36,680 క్యూసెక్కులు, స్థానికంగా కురుస్తున్న వర్షాల కారణంగా మరో 1,17,724 క్యూసెక్కుల నీరు ప్రస్తుతం ప్రాజెక్టులోకి చేరుతోంది. దీంతో 23 గేట్లు తెరిచి 2,04,404 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు నుంచి దిగువన గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తోంది.

**ఓసీపీల్లో బొగ్గు తవ్వకాలకు ఆటంకం...**

రెండు రోజులుగా ఎడతెరపి కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి సింగరేణి డివిజన్లలోని ఓపెన్ కాస్టు గనుల్లో బొగ్గు తవ్వకాలకు కొంతమేర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఓబీ మట్టి తొలగింపు పనులు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. క్వారీల్లో నీరు నిలిచిపోవడంతో పనులు జరగడం లేదు. దీంతో యంత్రాల సహాయంతో నీటిని తోడుతున్నారు.

**లోతట్టు ప్రాంతాలకు పొంచి ఉన్న ముప్పు....**

భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలకు ముంపు ముప్పు పొంచి ఉంది. ఎగువున కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో వరదనీరు చేరుతోంది. గేట్లు తెరిచి నీటిని దిగువన గోదావరిలోకి వదులుతున్నారు. దీంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాలు ఇలాగే కొనసాగితే గోదావరి ఉగ్రరూపం దాల్చి జిల్లా కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, రాంనగర్, పద్మశాలి కాలనీ, ఆదిత్య ఎన్‌క్లేవ్ ఏరియాలోని ఇళ్లలోకి వరద నీరు చేరే అవకాశాలు ఉన్నాయి.

**మూడు వేల ఎకరాల్లో పంట నష్టం...**

రెండు రోజులుగా ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని రైతులకు తీరని నష్టం వాటిల్లింది. జిల్లాలోని 128 గ్రామాల్లోని 2,751 మంది రైతులకు చెందిన వరి, పత్తి పంటలు 3,351 ఎకరాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇందులో 2,563 ఎకరాల్లో వరి పంట నీట మునగగా, 788 ఎకరాల పత్తికి నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

**నేలవాలిన వరి..తడిసిన పత్తి..**

అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపో తున్నారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ఓత్కులపల్లి, ఎర్రగుంటపల్లి, అంగ్రాజ్‌పల్లి, కిష్టంపేట, లింగంపల్లి, కొమ్మెర, పొక్కూరు గ్రామాల్లో చేనులో ఉన్న పత్తి పంట తడిసిపోయి నల్లబారుతుంది. అలాగే నాగాపూర్, అక్కెపల్లి, చింతలపల్లి, శివలింగాపూర్ గ్రామాల్లో వరి పంట వర్షాలకు నేలకొరిగింది. సుమారు వందల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వర్షాలు పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

**మొంథా ధాటికి కుమ్రం భీం జిల్లా రైతులు విలవిల...**

మొంథా తుఫాన్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రైతులను ఆగమాగం చేసింది. జిల్లాలో పంటలు చేతికొచ్చే సమయంలో మూడు రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో వరుస వర్షాలు, గాలుల ప్రభావంతో వరి, పత్తి పంటలు నేలపాల య్యాయి. వరి కోతకు వచ్చిన సమయంలో గాలి వాన విజృంభించడంతో పైర్లు నేలవాలి, గింజలు నేల వాలడమే కాక పంటలు నీట మునిగాయి. పత్తి, వరి పంటల పరిస్థితి మరింత దయనీయం గా మారింది. సీజన్ ఆరంభంలో వర్షాలు లేక ఎదు గుదల లేక పోవడంతో, రైతులకు పెట్టుబడులు పెరిగాయి. ఆ తర్వాత వర్షాలు కురిసినా, ఆశించిన స్థాయిలో పైర్లు ఎదగలేక దిగుబడులు తగ్గాయి. తాజాగా పండిన కొద్దీ పత్తి తీత దశలో తుఫాన్ నిండా ముంచింది. పత్తి పూర్తిగా తడిసిముద్దవడంతో భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

**4.6 లక్షల ఎకరాల్లో పంటలు..**

జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం 4.6 లక్షల ఎకరాలుగా ఉంది. ఇందులో పత్తి పంట 3.5 లక్షల ఎకరాలు, వరి పంట 58వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఇప్పుడిప్పుడే పంట దిగుబడులు చేతికొచ్చే సమయంలో ఈ అకాల వర్షంతో తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు దిక్కుదోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట పరిహారం అంచనా వేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గాలితో కూడిన వాన కావడంతో వరి పైర్లు ఎక్కడికక్కడ నేలవాలి కంకులు నీళ్లల్లో మునిగి నానాయి. దీంతో సగం మేర దిగుబడి కోల్పోతున్నామని, మిగిలిన పంట కోతకు సైతం రెట్టింపు వ్యయం అవుతుందని రైతులు వాపో తున్నారు. 40 బస్తాల దిగుబడి వచ్చే చోట ఎకరాకు 20 బస్తాలకు మించి దిగుబడి రాదని, పైగా వరి కోత యంత్రాలకు రెట్టింపు ఖర్చు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాక గింజలు కూడా రంగు మారడంతో మద్దతు ధర దక్కదని, ఈ పరిస్థితుల్లో సగానికి పైగా నష్టపోవాల్సి వస్తుంది.

**పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణం..**

జిల్లాలోని 15 మండలాల పరిధిలో పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా మారింది. జిల్లాలో 3.5 లక్షల ఎకరాల్లో పత్తి సాగవ్వగా, సీజన్ ఆరంభం నుంచే పత్తి రైతులను ఈ సారి కష్టాలు వెంటాడుతూ వచ్చాయి. సీజన్ ఆరంభంలో వర్షాలు లేక పంట ఎదుగుదల లోపించగా, పెట్టుబడులు పెరిగిపోయాయి. తీరా వరిలో కురిసిన వర్షాలతో







తక్కువ దిగుబడైనా వస్తుందని అనుకున్న సమ యంలో మొంథా తుఫాన్ పత్తి రైతులను చిత్తు చేసింది. పత్తి తీత దశలో నాలుగు రోజులుగా గాలితో కూడిన వర్షాలు కురుస్తుండడం, ముసురు పట్టడంతో పూర్తిగా తడిసింది. సగానికి పైగా పత్తి తీతకు సైతం పనికి రాకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 10 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని భావించగా, వర్షంతో ఆ ఆశలు కూడా నీరు గారి, నిండా మునిగారు. ఎకరాకు కనీసం రూ. 20వేల వరకు నష్టపోయినట్టేనని పత్తి రైతులు వాపోతున్నారు. నాణ్యత లేదనే సాకుతో సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేయకపోతే మద్దతు ధర రూ. 8110 కు బదులు రూ. 5,500 మించి విక్రయిం చలేమని అయినా కొనుగోలు చేసే నాథుడే ఉండడని అప్పుల పాలయినట్లేనని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, ధాన్యం కొనుగోలు చేసిన రీతిలో పత్తి కొనుగోళ్లలో అండగా నిలొలని డిమాండ్ చేస్తున్నారు.

## దుమ్ము రేపుతున్న 'OG'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ డ్రామా 'దే కాల్ హిమ్ OG' థియేటర్స్‌లో మంచి విజయాన్ని సాధించిన తర్వాత, గత వారం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమైంది. డిజిటల్ రిలీజ్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. నెట్‌ఫ్లిక్స్ రిపోర్ట్స్ ప్రకారం, అక్టోబర్ 23 నుంచి 26 వరకు కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమాకు 3.2 మిలియన్ వ్యూస్ వచ్చాయి. ప్రస్తుతం ఇది ఇండియాలో #1 మూవీగా ట్రెండ్ అవుతోంది. అంతేకాక, 11 దేశాల్లో టాప్ 10 మూవీస్ జాబితాలో ఉంది. అంతర్జాతీయ స్థాయిలో నాన్-ఇంగ్లీష్ ఫిల్మ్స్ కేటగిరీలో టాప్ 5లో నిలిచింది. ఇంత తక్కువ సమయంలో ఈ స్థాయి వ్యూస్ రావడం పవన్ కళ్యాణ్ క్రేజ్‌కి మరో ఉదాహరణగా చెప్పవచ్చు. థియేటర్‌లో ఇప్పటికే మంచి కలెక్షన్లు సాధించిన OG, ఇప్పుడు OTTలో కూడా అదే జోష్‌ని కొనసాగిస్తోంది. దర్శకుడు సుజీత్ రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు, పవన్ కళ్యాణ్ మాస్ లుక్, తమన్ సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. నెట్‌ఫ్లిక్స్ ప్లాట్‌ఫారమ్‌లో కూడా ఫ్యాన్స్ రిపీట్ వ్యూయింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేస్తున్నారు. అయితే, కొంతమంది అభిమానులు ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వెర్షన్‌లో అన్‌కట్ లేదా ఎక్స్టెండెడ్ సీన్స్ లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. డైరెక్టర్ కట్, ఎక్స్ట్రా సీన్స్ విడుదల చేయాలని కోరుతున్నారు. ఇక మరోవైపు, OG యూనివర్స్‌ను విస్తరించే ప్లాన్‌ను మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సుజీత్ దర్శకత్వంలో ప్రీక్వెల్స్, సీక్వెల్స్ రూపొందించనున్నారని సమాచారం. ఈ ప్రకటన పవన్ అభిమానుల్లో మరింత హైప్ సృష్టించింది. 'దే కాల్ హిమ్ OG'లో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించగా, ఎమ్రాన్ హష్మీ విలన్‌గా కనిపించారు. హారికా & హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ సినిమా, థియేటర్స్‌లో మాత్రమే కాదు, ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలో కూడా సెన్సేషన్ సృష్టిస్తోంది.మొత్తం మీద, పవన్ కళ్యాణ్ 'OG' నెట్‌ఫ్లిక్స్‌లో రికార్డులు బద్దలు కొడుతూ, మరోసారి ఆయన స్టార్ పవర్‌ని నిరూపించింది. ఫ్యాన్స్‌కి ఇది నిజంగా డబుల్ సెలబ్రేషన్ అని చెప్పొచ్చు.






## 'మహాకాళి' గా భూమి శెట్టి..

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో తెరకెక్కుతున్న ప్రాజెక్టులలో 'మహాకాళి' ఒకటి. తాజాగా ఈ సినిమా నుంచి ఓ ముఖ్యమైన అప్డేట్ షేర్ చేశారు డైరెక్టర్ ప్రశాంత్ వర్మ. సినిమా టైటిల్ రోల్ అయినా 'మహా' పాత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. 'మహా' పాత్రలో యంగ్ టాలెంట్ భూమి శెట్టి నటిస్తున్నట్లు ప్రకటించారు. పోస్టర్ లో భూమి శెట్టి లుక్ శక్తివంతమైన దేవత రూపాన్ని పోలి ఉంది. "సృష్టి గర్భం నుంచి మేల్కొంటున్నాడు విశ్వంలోని అత్యంత క్రూరమైన సూపర్ హీరో – మహాకాళి" అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ ను విడుదల చేశారు. హనుమాన్ తర్వాత ప్రశాంత వర్మ PVCU నుంచి వస్తున్న మొదటి మహిళా సూపర్ హీరో చిత్రమిది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. పురాణ కథాంశంతో బెంగాల్ నేపథ్యంలో సాగే ఈ కథ కాళీమాత స్వరూపం గురించి ఉంటుంది. ఈ చిత్రం భారతీయ మహిళల సాధికారిత, విశ్వాసం, ధైర్యాన్ని సూచిస్తుందని నిర్మాతలు తెలిపారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా 'అసురగురు శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. శుక్రాచార్యుడి గెటప్ లో అక్షయ్ కన్నా చాలా పవర్ ఫుల్ గా కనిపించారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 50% పూర్తయినట్లు సమాచారం. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సూపర్ హీరో చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఐమాక్స్ 3డీ ఫార్మాట్‌లో విడుదల కానుంది.

## బంపరాఫర్ కొట్టేసిన 'బిగ్‌బాస్' బ్యూటీ..

బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 తో ఫేమస్ అయిన రతిక రవీంద్ర, తన అందం, స్టైల్, వ్యక్తిత్వంతో ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటూనే ఉంటుంది. షోలోకి రెండు సార్లు ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించి, తన లైఫ్‌స్టైల్, లుక్స్‌తో అభిమానులను ఎంటర్టైన్ చేస్తోంది. ఈ బ్యూటీ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను అలరించే లక్కీ ఛాన్స్ కొట్టేసింది.రతిక రవీంద్ర త్వరలోనే 'ఎక్స్ వై (XY)' అనే పాన్ ఇండియా మూవీ ద్వారా హీరోయిన్‌గా రాబోతోంది. ఈ సినిమాలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్టర్‌లో టీ కప్పు, కెమెరా, మానవ మెదడు, డీఎన్ఏ, రాక్షస రూపం, గర్భంలో ఉన్న శిశువుల దృశ్యాలు లాంటి సైంటిఫిక్, మిస్టీరియస్ ఎలిమెంట్స్ చూపించి, కథను పూర్తి వివరించడం కాకుండా ఆసక్తిని రేకెత్తించింది. ఈ సినిమా దర్శకుడు, నిర్మాతగా సి.వి. కుమార్ వ్యవహరిస్తున్నారు. ఆయన 'పిజ్జా', 'సూదు కవ్వుమ్', 'అట్టకత్తి', 'శరభం', 'ఇరుది సుట్రు', 'మాయవన్' వంటి విభిన్న కథలతో ప్రేక్షకులందరిని ఆకట్టుకున్నారు. ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో, సైంటిఫిక్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు రానున్నారు.'ఎక్స్ వై'లో రతిక పాత్ర బలమైన ఎమోషన్స్, సైకాలజికల్ డెప్త్ కలిగిన రోల్‌గా ఉంటుంది. తెలుగు, తమిళ, మలయాళం భాషల్లో ఈ సినిమాన ఒకేసారి విడుదల చేయనున్నారు. సౌత్ ప్రేక్షకులు సైంటిఫిక్, థ్రిల్లర్స్ కి ఎక్కువ ఆసక్తి చూపించే కారణంగా, ఈ సినిమాపై అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇది ఇలా ఉండగా అప్పుడే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ చర్చలు మొదలైనాయి. ఇప్పటికే మోషన్ పోస్టర్ ద్వారా అభిమానులలో గ్లామర్, మిస్టరీ, సైంటిఫిక్ ఎలిమెంట్స్ పై ఆసక్తి పెరిగింది. దీనివల్ల సినిమా రిలీజ్ పై ప్రేక్షకులలో హైప్ పెరిగిపోయింది. మొత్తానికి, రతిక రవీంద్ర పాన్ ఇండియా హీరోయిన్ గా, కొత్త కాన్సెప్ట్, సైంటిఫిక్ ఎలిమెంట్స్‌తో 'ఎక్స్ వై'లో ప్రేక్షకులను అలరిస్తోంది. సీన్స్, విజువల్స్, ఎమోషన్స్, మిస్టరీ కలిపి ఈ సినిమా థ్రిల్లర్ ఫ్యాన్స్‌కి మరొక కొత్త అనుభవాన్ని అందించనుంది.



## హాట్ ఫోజులతో బాలయ్య బ్యూటీ!



నటి ప్రగ్యా జైస్వాల్ నెట్టింట మరో గ్లామరస్ ఫొటో షూట్ తో రెచ్చిపోయింది. స్లిట్ గౌన్ లో ప్రగ్య స్టన్నింగ్ ఫోజులు కుర్రకారు మతి పోగొడుతున్నాయి. ఈ పిక్స్ పై మీరూ ఓ లుక్కేయండి. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ ఫుల్ యాక్టీవ్ గా కనిపించే ప్రగ్య.. తరచూ గ్లామరస్ ఫొటో షూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది. కొత్త కొత్త ఫ్యాషన్ లుక్స్ లో దర్శనమిస్తుంటుంది ఈ బ్యూటీ. తాజాగా స్లిట్ గౌన్ లో ఈ బ్యూటీ స్టన్నింగ్ ఫొటో షూట్ షేర్ చేసింది ప్రగ్య. ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన క్షణాల్లోనే ఈ ఫొటోలకు లక్షల్లో వ్యూస్ వచ్చాయి. ఈ పిక్స్ చూసిన నెటిజన్లు ప్రగ్య అందాలపై కామెంట్లు వర్షం కురిపిస్తున్నారు. వావ్, స్టన్నింగ్, బ్యూటిఫుల్, సో హాట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అందమైన నెక్ లైన్, స్టేట్మెంట్ చెవిపోగులతో ప్రగ్య అందం మరింత రెట్టింపు అయ్యింది.ఇక ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ప్రగ్య తెలుగులో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. బాలయ్య సరసన అఖండ 2, బెల్లంకొండ శ్రీనివాస్ జోడీగా 'టైసన్ నాయుడు' సినిమాలు చేస్తోంది. మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన 'కంచె' సినిమాతో ప్రగ్య తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత గుంటూరోడు, ఆచారి అమెరికా యాత్ర, నక్షత్రం, జయ జానకి నాయక పలు సినిమాల్లో నటించింది. కానీ, ఇవేవి ప్రగ్యకు పెద్దగా గుర్తింపు తేలేదు. 2021లో విడుదలైన 'అఖండ 2' సినిమాతో పాపులారిటీ దక్కించుకుంది ఈ బ్యూటీ.

# ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ**

**అటవీ అధికారులు ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం సరికాదు - సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు**



**బెజ్జూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాలను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో 63 మంది లబ్ధిదారులకు అధికారులతో కలిసి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. 8 నెలల్లో లబ్ధిదారులు ఇండ్లు పూర్తిచేసేలా చూసుకోవాలని తెలిపారు. ఆదివాసీలకు ఇల్లు మంజూరు చేయించడం నా బాధ్యత అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని తెలిపారు. అకాల వర్షంతో పత్తి,వరి పంటలు నష్టం వాటిల్లిందని వారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వంతెనలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక రోడ్లకు మరమ్మత్తులు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. వంతెనలు మంజూరుకు నివేదికలు పంపించామని తెలిపారు. రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేశాక గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. బాపు గూడ గ్రామానికి వంతెన రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి రెండు సిసి రోడ్లు మంజూరు కోసం కృషి చేస్తానని తెలిపారు. బెజ్జూరు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, శంకర్ గౌరీ శంకర్ , మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, పార్టీ అధ్యక్షులు జాడి తిరుపతి, వశీవుల్లా ఖాన్, గూడ రాకేష్, బిక్షపతి, సామల తిరుపతి, దిగంబర్ పాల్గొన్నారు.





## గుడుంబా స్థావరాలపై
# పోలీసుల దాడులు

**కౌటాల, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని లంబడిగూడ గ్రామంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఎస్డిపిఓ వహీదుద్దీన్ ఆదేశాల ప్రకారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కౌటాల సర్కిల్ సిఐ, సిర్పూర్ టి, కౌటాల, చింతనపల్లి, బెజ్జూర్ మండలాల ఎస్సైలు ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది కలసి, కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించగా 40 లీటర్ల గుడుంబా ,1000 లీటర్ల బెల్లం పానకం,5 పత్రాలు సరిగా లేని వాహనాలను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి, గుడుంబా పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కౌటాల సర్కిల్ సిఐ బి.సంతోష్ కుమార్ గుడుంబా వల్ల జరిగే నష్టాలు అది తయారీ అయ్యే విధానం గురించి మాట్లాడి ప్రజలు దానికి దూరంగా ఉండి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. కొత్తగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా చూడాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి

**డీఎంహెచ్‌వో అనిత - వెంకట్రావుపేట పీహెచ్‌సీ తనిఖీ**

**లక్షెట్టిపేట, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
వైద్యులతో పాటు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ అనిత సూచించారు. గురువారం లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె అకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్‌లో రోజువారీగా ఆరోగ్య వివరాలు పొందుపర్చాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలతో పాటు ఉప కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలపై అవగాహన కల్పిస్తూ వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అసంక్రమణ వల్ల వచ్చే వ్యాధులు, దయాబెటీస్, క్యాన్సర్‌తో పాటు ఇతర జీవనశైలితో వచ్చే వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త పడేలా చూడాలన్నారు. అంతేకాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వ్యాధులు సోకకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని రకాల వ్యాక్సిన్‌లు కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్, వైద్య సిబ్బంది ఉన్నారు.



# పీజీ సీటు పొందేందుకు చివరి అవకాశం

**బెల్లంపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎం.ఏ ఇంగ్లీష్, ఎం.ఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి నవంబర్ 1వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ గురువారం ప్రకటనలో తెలిపారు. సీపీ గెట్-2025 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కానీ విద్యార్థుల సైతం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





# దాడి కేసులో ఇద్దరి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రాజేష్ మీనా**

**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఓ వ్యక్తిపై బండరాళ్లతో దాడి చేసిన కేసులో ఇద్దరినీ అరెస్ట్ చేసి వారిపై రౌడీ సీటు కేసు నమోదు చేసినట్టు జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా తెలిపారు. గురువారం వివరాలను వెల్లడించారు. పట్టణంలోని మయూరి హోటల్ వద్ద సయ్యద్ ఉమర్ అలీపై రాజుల దేవి ప్రమోద్ దేవరాజ్ గొడవకు దిగి రాళ్ల దాడి చేసినట్టు తెలిపారు. బాధితుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు ఆ ఇద్దరిపై రౌడీషీట్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సేవే ప్రవీణ్ కుమార్ పోలీసులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన అధికారులు

**జన్నారం, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కలమడుగు, కవ్వాల్ గ్రామ శివారులో భారీ వర్షాలతో నేలకొరిగిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈవోలు అక్రమ్, దివ్య పరిశీలించారు. గురువారం వారు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. రైతులు మోతాదుకు మించి ఎరువును వాడటంతో వరి ఎత్తుగా పెరిగి నేల కొరికిందని తెలిపారు. ఒకటిన్నర యూరియా బస్తాను రైతులు ఎకరానికి వాడాలన్నారు.

**పంట నష్టం అంచనా...**
మండలంలో రెండు రోజులుగా కురిసిన వర్షానికి నష్టపోయిన పంటలను ఏవో సంగీత గురువారం అంచనా వేశారు. మండలంలోని కలమడుగు, కవ్వాలతో పాటు పలు గ్రామాల్లో వరి పంటను పరిశీలించారు. భారీ వర్షం కురవడంతో వరి అత్యధికంగా ఒరిగిపో యింది. పంట నష్టాన్ని అంచనా వేసి పైఅధికారులకు నివేదిక సమర్పించ నున్నట్లు ఏవో తెలిపారు.



# నిర్మల్ నుండి అరుణాచలానికి ఆర్టీసీ బస్సు



**నిర్మల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి నవంబర్ 7వ తేదీ రోజు కలియుగ కైలాసం అయిన అరుణచలానికి సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె పండరి తెలిపారు. ఈ బస్సు నవంబర్ 7వ తేదీ రోజు మధ్యాహ్నం ఒంటి గం.లకు నిర్మల్ బస్టాండ్ నుండి బయలు దేరి మరుసటి రోజు ఉ.6 గం.లకు ఆంధ్రప్రదేశ్ లోని కానిపాకం చేరుకుంటుంది. కానిపాకంలో గల వరసిద్ధి వినాయకుడిని దర్శించుకొని మధ్యాహ్నం తమిళనాడులోని లక్ష్మి అమ్మవారి గోల్డెన్ టెంపుల్ చూసుకొని సాయంత్రం తిరువన్నామలైలోని అరుణాచలం చేరుకుంటుంది. సాయంత్రం అరుణాచలేశ్వరుణ్ణి దర్శించుకొని కార్తీక దీపాలు వెలిగించి 14 కి.మీ. గిరి ప్రదక్షిణ, అదే రోజు అరుణాచలంలోనే బస. తెల్లవారు కలియుగ వైకుంఠం అయిన తిరుపతి చేరుకుంటామన్నారు. అక్కడ దిగువ తిరుపతిలో శ్రీనివాస కంప్లెక్స్‌లో ఎస్.ఎస్.డి. టోకెన్‌లు తీసుకొని వారు ఇచ్చిన సమయంలో శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. దిగువ తిరుపతిలో గల గోవింద రాజులు, అలివేలు మంగ దర్శనం, కొండపైన శ్రీవారి పాదాలు, పాప నాశనం, ఆకాశగంగా వివిధ గుళ్ళు గోపురాలు దర్శించుకొని తిరిగి 5 వ రోజు నిర్మల్ చేరుకొనును. ఈ యాత్ర 5 రోజులు ఉంటుంది. ఒకరికి రాను పోను కలిపి ఒకరికి 6300/- రూ!లు ఉంటుంది. భోజన వసతి సౌకర్యం ప్రయాణికులవే ఉంటాయి. ఈ యాత్ర వెళ్లదలచిన వారు ముందస్తుగా ఆన్ లైన్ ద్వారా కాని నిర్మల్ బస్టాండ్‌లో కాని ముందస్తు బుకింగ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు 995922 6003, 83280 21517, లేదా 7382842582లో సంప్రదించాలని డిపోమేనేజర్ తెలిపారు.

# ఆరంభంలోనే... ఆశలు ఆవిరి



- 4వరోజు మార్కెట్ యార్డులోనే నిరీక్షిస్తున్న రైతులు
- వర్షం కారణంగా పత్తిని ఆరబెడుతూ అక్కడే బస
- అమ్ముకోవడానికి అరిగోస పడుతున్న అన్నదాతలు
- తేమ ఎక్కువ ఉందని కొనుగోళ్లు నిరాకరిస్తున్న సీసీఐ

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

ఆరంభంలోనే... ధరలు సరిగ్గా లేక... అన్నదాతలు... దిగాలు చెందుతున్నారు. అసలే భారీ వర్షాలతో.... పంట దెబ్బతినగా.... పండించిన దానికీ సరైన ధర రాక... కర్షకులు ఆందోళన పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రైతులు పత్తిని అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారు. మద్దతు ధరతో సీసీఐ కొనుగోలు చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మద్దతు ధర క్వింటాలుకు రూ.8110 చొప్పున కొనుగోలు చేయడానికి సీసీఐ ఏ, బీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకొని వాహనాల్లో పత్తిని నింపుకొని తీసుకొచ్చారు. మద్దతు ధరతో పత్తిని అమ్ముకోవాలంటే 8 నుంచి 12 వరకు తేమ శాతం ఉండాలనే నిబంధన ఉండడంతో కొద్ది మందికే మద్దతు ధర లభించింది. నాలుగు రోజులుగా నిరీక్షిస్తుండడం, తేమ శాతం కారణంగా సీసీఐకి విక్రయించుకొనే అవకాశం లేకపోవడం, ప్రైవేటు వ్యాపారులు క్వింటాలుకు రూ.1200 తక్కువతో కొనుగోలు చేస్తుండడంతో పత్తిని ఇంటికి తీసుకెళ్లలేక మార్కెట్ యార్డులోనే ఆరబెడుతున్నారు. సోమవారం నుంచి పంటను ఆరబెడుతున్నా అధికారులు తేమ ఎక్కువ ఉందంటూ కొనుగోళ్లు చేయడం లేదు. తిండి, తిప్పలు లేక రాత్రి, పగలు పంటకు కాపలా కాస్తున్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు ఇటు వైపు వచ్చి చూడడం లేదని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ విషయంలో అధికారులు సానుకూల ధృక్పథంతో వ్యవహరించాలని రైతులు కోరుతున్నారు. వర్షాల కారణంగా గురువారం రైతులు పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకురాకపోవడంతో కాంటాలు ఖాళీగా కనిపించాయి.



## పందుల నుంచి పంటలు రక్షించాలని ధర్నా

**కాగజ్‌నగర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

అడవి పందుల నుంచి పంటలు రక్షించాలని పట్టణంలోని డీఎఫ్వో కార్యాలయం ఎదుట గురువారం రైతులు ధర్నా చేపట్టారు. కాగ జనగర్ మండలంలోని కోసిని, రేగులగూడ, పూసి గూడ, దరిగాం, వేంపల్లి తదితర గ్రామాల్లో సాగు చేసిన పత్తి పంటలపై అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని నమ్ముకున్న తమకు వేరే ఆధారం లేద న్నారు. ఓ వైపు ప్రకృతి వైపరీత్యాలతో.. మరోవైపు అడవి పందులతో పంటలను నష్టపోతున్నామన్నారు. అటవీ అధికారులు సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్డీవో ప్రశాంత్ సుఖదేవ్ బొబాడేకు వినతిపత్రం అందించారు. ఎల్డీవో మాట్లాడుతూ రెండు రోజుల్లో సర్వే బృందాలను పంపించి పంట నష్టా న్ని అంచనా వేస్తామని తెలిపారు. బాధిత రైతులకు పరిహారం ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, కోసిని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆందోళనకు మద్దతు పలికారు.

## తడిసిన ధాన్యాన్ని కొనాలని ఆందోళన

**కుంటాల, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో తడిసిన మక్క, సోయాను కొనుగోలు చేయాలని రైతులు, వివిధ పార్టీల నాయకులు ఆందోళన నిర్వహించారు. గురువారం ఉదయం కుంటాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట కుంటాల-కల్లూరు ప్రధాన రహదారిపై దాదాపు 100 మందికిపైగా రైతులతో కలిసి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దాదాపు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఆందోళన నిర్వహిం చారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కమల్‌సింగ్ ఆందో ళన ప్రదేశానికి చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడారు. మక్క, సోయా పంటలను కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వ డంతో ఆందోళన విరమించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిప్రతం అందించారు. ఈ సందర్భంగా రైతులు,



నాయకులు మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. వర్షాలకు ముందు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే ఈ దుస్థితి రాకుండా ఉండేదని ఆవేదన చెందారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీఆర్ఎస్ కుంటాల మండల కన్వీనర్ పడకంటి దత్తు రైతులు పాల్గొన్నారు.



## పంట కుప్పపై నుంచి పడి యువకుడి మృతి

**సోన్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్(35) రహదారులపై ఆరబోసిన సోయా కుప్పల పైనుంచి పడి మృత్యువాత పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ నిర్మల్ పట్టణంలోని ఓ ప్రైవేటు దవాఖానలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి విధులకు వెళ్తున్నాడు. నిర్మల్ మం డలంలోని అక్కాపూర్ వద్ద రైతులు రోడ్లపై సోయా పం ట ఉత్పత్తులను ఆరబోశారు. వర్షం పడుతుండడంతో వాటిపై నల్లని టార్పాలిన్‌లను కప్పారు. ప్రవీణ్ వెళ్తున్న ద్విచక్ర వాహనం సోయా ఉత్పత్తులపై నుంచి వెళ్లడంతో అదుపు తప్పి తారు రోడ్డుపై ఎగిరి పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రవీణ్ భార్య హారిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ప్రవీణ్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



## ఐరన్ మాత్రలు వికటించి అస్వస్థత

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కొలారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఐరన్ మాత్రలు మింగి అస్వస్థతకు గురయ్యారు. ఇన్చార్జి ఎంఈవో రాంకిషన్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం అనంతరం ఆశ కార్యకర్త సురేఖ ఐరన్ (ఫొలిక్ యాసిడ్) మాత్రలు ఇచ్చారు. అవి వేసుకున్న ఏడుగురు విద్యార్థులు టార్పే సాక్షిత, టార్పే ఇందుజ, ఆరాధ్య, అమృత, సుజాత, ఓంకార్, కార్తీక్ వాంతులు చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సిలివేరి శ్రీలక్ష్మి వెంటనే మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఏరియాలో సీఎంవో పర్యటన

**రెబ్బెన, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ గురువారం పర్యటించారు. మొదట బెల్లంపల్లి పట్టణం లోని ఏరియా ఆస్పత్రిలో వసతులు, ల్యాబ్ను తనిఖీ చేశారు. ప్రతిరోజూ ఎంతమంది ఉద్యోగులు చికిత్స కోసం వస్తున్నారని ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం గోలేటి, మాదారం డిస్పెన్సరీలను సందర్శించారు. వైద్యులు, సిబ్బందికి సూచనలు చేశారు. పునరావాస కాలనీల్లో మొబై ల్ హెల్త్ క్యాంపుల ద్వారా అందిస్తున్న వైద్యసేవలు కొనసాగించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధు లపై సింగరేణి ప్రభావిత ప్రాం తాల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డిని కలిశారు. ఏరియా పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు అం దిస్తున్న వైద్యసేవలపై చర్చించారు.

## గోదావరిలో దూకి ఒకరు ఆత్మహత్య

**దండేపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**



మండలంలోని గూడెం వద్ద గోదావరిలో దూకి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తహ సీనొద్దీన్ తెలిపారు. హాజీపూర్ మండలం కర్ణమా మిడికి చెందిన గోళ్ల రవీందర్ (35) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యా డు. గురువారం ఉదయం అతని భార్య సుమలత అత్త దేవక్కతో కలిసి బయ టకు వెళ్లింది. మధ్యాహ్నం సమీప బంధువైన శ్రీనివాస్ సుమలతకు ఫోన్ చేసి మీ భర్త బైక్ గూడెం బ్రిడ్జి వద్ద ఉందని చెప్పడంతో అక్కడికి వెళ్లింది. భర్త కనిపించక పోవడంతో పోలీసులకు సమా చారం ఇచ్చింది. గజ ఈతగాళ్ల సాయంతో నదిలో వెతికించగా మృతదేహం లభించింది. మానసిక స్థితి బాగోలేక ఆత్మ హత్య చేసుకున్నాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## తుఫాను సహాయక చర్యలకు విపత్తు నిధిని వాడుకోండి



### నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదు: భట్టి విక్రమార్క

**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**

మొంథా తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల కోసం రాష్ట్ర విపత్తుల సహాయ నిధి(ఎసడీఆర్ఎఫ)ని వాడుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తుఫాను పరిస్థితులపై గురువారం ఆయన ప్రజాభవన్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో ఎస్‌డీఆర్‌ఎఫను ముందుగా వినియోగించుకుని, ఆ తర్వాత 30 రోజుల్లో నిధులకు ఆమోదం తీసుకోవచ్చని సూచించారు. నిధులకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం 48 గంటలు ముందుగానే రాష్ట్ర ప్రజలను అప్రమత్తం చేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. తుఫాను మాన్యువల్ ప్రకారం.. సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తిని తరలించడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తుఫాను కారణంగా ఎక్కడా విద్యుత్తు సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్ల ద్వారా విద్యుత్తు సిబ్బంది రకరకాల సేవలు అందించారని ప్రశంసించారు. తుఫాను వల్ల 33/11 కె.వి. సబ్ స్టేషన్లు 11 దెబ్బతినగా.. వాటిలో ఏడింటిని పునరుద్ధరించడం జరిగిందని, మిగతా నాలుగింటిని త్వరలో పునరుద్ధరిస్తారన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 171 దెబ్బతినగా.. 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారని, మరో 122 ట్రాన్స్‌ఫార్మర్ల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయన్నారు.




## సోనాల మండలంలో
# పెద్దపులి కలకలం

- ధ్రువీకరించిన అటవీశాఖ అధికారులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
- భీంపూర్‌లో పత్తి చేనులో పులి సంచారం

**బోథ్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని చింతలబోరీ ప్రాజెక్ట్ సమీపంలో గురువారం పెద్దపులిని చూసినట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు గురువారం అక్కడికి వెళ్లి పెద్ద పులి సంచరిస్తున్నదని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ప్రణయ్ మాట్లాడుతూ బోథ్ అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచరిస్తున్నదని మారుమూల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచరిస్తుంది కావున పశువుల కాపరులు, ఇతరులు ఎవరు కూడా అటవీ ప్రాంతాలకు వెళ్ళవద్దన్నారు. ప్రస్తుతం పత్తి సీజన్ కావడంతో వ్యవసాయ కూలీలు పత్తిని తీసేందుకు వెళ్తారని, అలాంటి వాళ్ళు ముఖానికి వెనుక భాగంలో బెదురు మాస్కులు ధరించాలని, ఉదయం పూట వెళ్లి సాయంత్రానికి ముందు ఇంటికి వెళ్లిపోవాలని విజ్ఞప్తి చేశారు. అటవీ ప్రాంతంలో ఉన్న సమీప గ్రామాల ప్రజలు అడవిలోకి వెళ్లొద్దని వ్యవసాయ పనులకు వెళ్లేవారు గుంపులు గుంపులుగా కలిసి వెళ్లాలని సూచించారు. అలాగే ఎవరైనా జంతువుల కోసం విద్యుత్ గాని, విష ప్రయోగం చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. స్థానికులు, రైతులు మాట్లాడుతూ పంట చేతికి వస్తున్న తరుణంలో మళ్లీ పులి సంచరిస్తుండటంతో అటవీ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటేనే భయంగా ఉందన్నారు. పత్తి తీయడానికి కూలీలు కూడా వెనుకడుగు వేసే అవకాశముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పత్తి చేనులో పెద్దపులి

**భీంపూర్ :** మండలంలో పులి సంచారం కలకలం రేపుతోంది.. రెండు రోజుల కిందట గుంజాల శివారులో కనిపించిన పులి అడుగులతో పెన్ గంగా నది దాటి తిరుగుముఖం పట్టిందని అంతా భావిస్తుండగా.. బుధవారం తాంసి-కె శివారులోని ఓ పత్తి చేనులో కూలీల కంట పడింది. దాదాపు



15 మంది ఉండటంతో అరుపులు, కేకలు వేస్తూ పరుగులు పెట్టారు. బెదిరిన పులి అక్కడి నుంచి వెళ్లిపోయిందని గ్రామస్థులు తెలిపారు. పులి అడుగులను గుర్తించారు. రాత్రి వేళ రోడ్డుపై ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టరు డ్రైవరు, కూలీలకు ఎదురైందని స్థానికులు చెబుతున్నారు. కూలీలకు పులి కనిపించడం.. ఆ దృశ్యాన్ని సెల్ఫోన్ బంధించడంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. దీంతో పిప్పల్కోటి, తాంసి-కె, గొల్లఘాట్, గుంజాల, భీంపూర్, నిపాని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.



## రైతులకు మద్దతుగా
# వ్యాపార సంస్థలు బంద్

**బోథ్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
సోనాల మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా గురువారం వ్యాపార సంస్థ యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సోనాల బంద్ పిలుపు ఇవ్వగానే సంపూర్ణ బంద్ పాటించిన వ్యాపార యజమానులకు, ఆటో కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. బోథ్, సోనాల రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా మీ వెంటే ఉంటామని ఎవరు అధైర్య పడవద్దని, రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులపై, రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ప్రేమ ఉంటే సోనాల మండల కేంద్రంలో వెంటనే సోయా మరియు మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, రైతులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోనాల బంద్ నేపథ్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారులపై కఠిన చర్యలు

- కాంట్రాక్టర్‌పై బోథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**బోథ్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
సోనాల మండలం కోటా (కే) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడి పై దాష్టీకం చేసిన గుత్తేదారు విషయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ ఘటన పై బోథ్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగా పరిగణించి, అతన్ని ఇందిరమ్మ హౌసింగ్ పనుల నుండి తొలగించి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సదరు గుత్తేదారు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేసి, లబ్ధిదారుల ఇళ్లు ఇతర మేస్త్రీల ద్వారా పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. గుత్తేదారులు, మేస్త్రీలు ఎవరైనా లబ్ధిదారుల పై దాష్టీకం లేదా దుర్వినియోగం చేస్తే, భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సరఫరాదారులు, మేస్త్రీలు



రిజనబుల్ చార్జీలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే మండల తహసీల్దార్, ఎం.పీ.డీ.ఓ., ఏ.ఈ. (హౌసింగ్)లను వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో లబ్ధిదారుల పట్ల ఎవరైనా బెదిరింపులు, దుర్వినియోగం లేదా దాష్టీకం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు.



## మొంథా ఎఫెక్ట్
# గడ్డెన్నవాగు ప్రాజెక్ట్ గేట్ల ఎత్తివేత

**ముథోల్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
మొంథా తుఫాన్ ప్రభావంగా ఎగువ, భైంసా వ్యాప్తంగా బుధవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం నేపథ్యంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నిర్వాహణాధికారులు వరద గేట్ల ద్వారా సుద్దవాగులోకి నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి నుంచి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 358.7 మీటర్లు, 1.83 టీఎంసీల నీటి నిల్వతో నిండుకుండలా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు ప్రాజెక్టులోకి 14 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరగా రెండు వరద గేట్ల ద్వారా సుద్దవాగులోకి 14,280 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. సుద్దవాగు పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# జాయింట్ కన్వీనర్‌గా కత్తెర పాక రాజేష్ నియామకం

**జన్నారం, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామానికి చెందిన కత్తెరపాక రాజేష్ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ నగరిగిరి ప్రీతం నుంచి ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



# అయ్యప్ప ఆలయంలో చోరీ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దొంగలు రెచ్చిపోతున్నారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లతో పాటు ఆలయాలను సైతం టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి అనుకొని అయ్యప్ప ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. గేటు తాళాలు పగులగొట్టి ఆలయంలో లోపలికి చొరబడి హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.



# పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

- ఆసిఫాబాద్ జిల్లాలో పోలీసుల బైక్ ర్యాలీ
- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**ఆసిఫాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సమాచారం)**
సమాజ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం హెల్మెట్ బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమై ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమర



వీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని చెప్పారు. వారి త్యాగస్ఫూర్తి ప్రతి పోలీసు సిబ్బందిలో నిబద్ధతను, ధైర్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ర్యాలీలో జిల్లా పోలీసు అధికారులు, పోలీసులు సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఆర్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.